# అలాంటి వారిని వదిలిపెట్టం

- బాంబు బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు
- కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): విమానాల్లో బాంబులు పెట్టామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నం–విజయవాడల మధ్య కొత్తగా రెండు విమాన సర్వీసులను ప్రారంభించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సోషల్‌మీడియాలో వచ్చిన బాంబు బెదిరింపులపై విచారణ కొనసాగుతున్నదని, బెదిరింపులకు పాల్పడే వ్యక్తులను అణచివేసేందుకు రానున్న రోజుల్లో చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్రమోదీ సైతం సీరియస్‌గా ఉన్నట్టు పేర్కొన్నారు. 2025 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం సిద్ధమవుతుందని తెలిపారు.

























